

కౌటాల: కౌటాలలో ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామ పంచాయతీలో గడపగడపకూ ప్రచారం



పెంచికల్ పేట్: ఎల్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



కాగజ్‌నగర్ టౌన్ : సర్‌సిల్క్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప

- బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కోనప్ప
- కాగజ్‌నగర్ పట్టణంలో విస్తృత ప్రచారం
- గ్రామాల్లో కొనసాగుతున్న ప్రచారం

కాగజ్‌నగర్ టౌన్, నవంబర్ 26 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కోనప్ప కోరారు. ఆదివారం పట్టణంలోని సర్‌సిల్క్, కాపువాడతో పాటు ఆయా కాలనీల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. రైతుకు అండగా ఉండేందుకు రైతుబంధు, రైతుభీమా పథకాలను అమలు చేశారని తెలిపారు. మళ్లీ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ప్రతి పక్షాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పి రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కారుదే సర్కార్ అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నమూనా బ్యాలెట్ లో ని మొదటి నంబర్‌లో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి కోనప్ప కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు చూపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ గిరీశ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**• పల్లెల్లో జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం..**

కౌటాల, నవంబర్ 26 : బీఆర్ఎస్ ప్రచారం మండలంలోని అన్ని గ్రామాల్లో జోరందుకుంది. ఆదివారం గ్రామాల్లోని కార్యకర్తలు వీవీ ప్యాడ్ నమూనాలతో, తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రతి ఒక్కరికి అందుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును , ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గ్రామాల్లో చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు, తదితరాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో వీవీ ప్యాడ్‌లో ఒకటో నంబర్‌లో గల కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కోనప్పను గెలిపించుకుని మన గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని దాని కోసం మనందరి సహాయం అవసరమని ప్రజలకు అవగాహన కల్పించారు. విర్దండి సర్పంచ్ మడావి రేణుక గ్రామంలో ప్రచారం నిర్వహించి అనంతరం శివారులోని పంట చేనులలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా తదితరాల గురించి రైతులకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కోనేరు కోనప్పను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో కౌటాల ఉపసర్పంచ్ తిరుపతి, కోఆప్షన్ సభ్యుడు అజ్మత్ అలీతో మండలంలోని అన్ని గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**• జోరుగా బీఆర్ఎస్ ప్రచారం**

చింతలమానేపల్లి, నవంబర్ 26 : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. ఈ సందర్భంగా దిందా గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కోనప్పన భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ డగే సురేశ్, డోకే నారాయణ, బోర్కుటి సోమయ్య, బొంద్యాలు, కొరేత రమేశ్, ఆత్రం బాబు, మడావి సోమయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కోనేరు అభిమానులు పాల్గొన్నారు.

**• వారసంతలో బీఆర్ఎస్ ప్రచారం**

బెజ్జూర్, నవంబర్ 26 : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన వారసంతలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా సంతలో ప్రతి వ్యాపారి, కొనుగోలు దారులకు ఈవీఎం మిషన్ నమూనాను చూపిస్తూ మొట్టమొదటి స్థానంలో గల బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్ప కారు గుర్తుకు ఓటెయ్యాలని సూచించారు. మరో పక్క బీఆర్ఎస్ ప్రచార రథం ద్వారా పాటల రూపంలో ప్రచారం నిర్వహించారు. ఆయా పార్టీల నాయకులు సైతం సంతలో ప్రచారం నిర్వహించడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఏఎస్ఐ మోహన్ పోలీసు బలగాలతో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాహెర్ అలీ, పుల్లూరి సతీశ్, కోండ్ర నరేందర్ గౌడ్, జాహిద్ హుస్సేన్, జావిద్ అలీ పాల్గొన్నారు.

**• ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయి**

పెంచికల్ పేట్,నవంబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పథకాలే సిర్పూర్ ఎమ్మెల్యేగా కోనేరు కోనప్పను గెలిపిస్తాయని సర్పంచ్ దుర్గం రాజన్న అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్లూరు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ఈవీఎం మెషిన్‌పై అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశారన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు సాజిత్, నాయకులు ఖలీల్ బెగ్, గొల్ల బాపు, రాచకొండ చుక్కన్న, దయాకర్ గౌడ్, రాజేశ్వర్, ఇలియాస్, శ్రీనివాస్, భుజంగం, యువకులు చంద్రకాంత్, మహేశ్, ఎల్లయ్య, సురేశ్, చిత్తరంజన్, అనిల్ పాల్గొన్నారు.

**• కాగజ్‌నగర్ వార సంతలో..**

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, నవంబర్ 26: కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రధాన మార్కెట్ ఏరియలో ఎన్నికల ప్రచారంలో భాగంగా షాపు యజమానులను, వారంతపు సంతకు వచ్చిన వారిని కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతూ సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కోనేరు రమాదేవి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరు గాంచిన కాగజ్‌నగర్‌ను కొన్ని పార్టీలు కుల మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తునాయన్నారు. వారి మాయమాటాలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కోనేరు కోనప్పను ప్రజలు మళ్లీ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కోనేరు రమాదేవి, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ రాచకొండ గిరీశ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ సీపీ విద్యావతి రాజ్ కుమార్, నాయకులు ఈర్ల సునీల్, దస్తగిరి, ఆయా కాలనీల కౌన్సిలర్లు, నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కౌటాలలో దివ్యాంగుడికి కారు గుర్తుపై ఓటు వేయాలని చెబుతున్న కౌటాల ఉపసర్పంచ్ తిరుపతి



బెజ్జూర్ వారసంతలో పోలీసుల బందోబస్తు


కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, నవంబర్ 26: ఇంటింటా ప్రచారంలో భాగంగా కాగజ్‌నగర్ మండంలంలోని కోసిని గ్రామపంచాయతీ పరిధిలో కోనేరు ట్రస్టు చైర్మన్ వంశీ సతీమణి కోనేరు మధులిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణను నంబర్ వన్ స్థానంలో ఉంచారన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే కోనప్పనేనని చెప్పారు. బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు, వార్డుసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్ ప్రచారం**

దహెగాం,నవంబర్26 : మండలంలోని చిన్నరాస్పల్లి, గెర్రె, కొంచవెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ కంబగౌని సులోచన,జడ్పీటీసీ తాళ్లపల్లి శ్రీరామరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించడంతో పాటు ఈవీఎంలో కారుగుర్తుకు ఓటు వేసే విధానాన్ని నమూనా ఈవీఎంలో చూపించారు. కారుగుర్తకు ఓటు వేసి కోనప్పను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ కంభగౌని సంతోశ్‌గౌడ్, సర్పంచ్‌లు తుమ్మిడ అమృత, సందికట్ల రమేశ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**• బీఆర్ఎస్‌కే మా మద్దతు**

చింతలమానేపల్లి, నవంబర్ 26 : దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ ఖయ్యూం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగుల కష్టసుఖాలు తెలుసుకుని తమకు చేయూతనిచ్చిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సీఎం కేసీఆర్ అడగకముందే తమకు పెన్షన్ రూ.3016 నుంచి 4016 రూపాయలు పెంచి ఇస్తున్నదని పేర్కొన్నారు. అలాగే రాబోయే ఎన్నికల్లో దివ్యాంగుల తరపున కేసీఆర్ ప్రభుత్వానికి, సిర్పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పకు ఓటు వేసి మద్దతు తెలపాలని మండల దివ్యాంగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చింతలమానేపల్లి, కౌటాల మండలాల అధ్యక్షులు ఎర్గటి మల్లేశ్, గోలేటి రాజేశ్వర్, జాడి శంకర్, జాడి శ్రీను, సుభాశ్ పాల్గొన్నారు.



బెజ్జూర్: వార సంతలో పండ్ల వ్యాపారికి కారు గుర్తుకే ఓటు వేయాలని ఈవీఎం మిషన్ నమూనాను చూపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ : కాగజ్‌నగర్ వార సంతలో ప్రచారం చేస్తున్న కోనేరు రమాదేవి



చింతలమానేపల్లి: దిందాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు